## చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయి

2 ▸▸ స్వగ్రామంలో పర్యటించిన విజయసాయి రెడ్డి




# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు


గురువారం 12 అక్టోబర్ 2023 పేజీలు : 6








# నిధుల్లేక సర్పంచులు... నీరసం!



2

- కష్టంగా పంచాయతీల పాలన భారం
- పంచాయతీల్లో కష్టంగా మారిన రోజువారి నిర్వహణ పనులు
- ప్రజల్లోకి వెళ్లలేక ముఖం చాటేస్తున్న సర్పంచులు
- అయోమయ స్థితిలో గ్రామ సర్పంచులు
- సర్పంచులు ఒకప్పుడు హీరోలు ఇప్పుడు జీరోలుగా మారిన వైనం
- సర్పంచ్ లు భవిత ప్రశ్నార్థకంగా మారిన వైనం ...

పంచాయతీల్లో ఆర్థిక సంక్షోభం!

ఆదాయ వనరులు అంతగా లేని గ్రామపంచాయతీల పరిస్థితి మూలిగే నక్కపై తాటి పండు పడినట్లుగా తయారైంది. ఓజిలి మండలం లో ఇప్పటికే గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక సతమతమౌతుండగా, మరోపక్క కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు దారిమళ్లడంతో సర్పంచులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. దీంతో పంచాయతీల్లో ఆర్థిక సంక్షోభం నెలకొంది.

ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్)



## టోక్యోలో ఇండియన్ పార్లమెంటేరియన్స్ బృందం

▸▸ టోక్యోలో ద్వైపాక్షిక ఆర్థిక, రాజకీయ సంబంధాలపై చర్చ



2

## ప్రజాకోర్టులో.. జగన్‌కు ఓటమి తప్పదు

### సంఘీభావ సదస్సులో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) : మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైల్లో కనీస వసతులు లేకుండా చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్ చర్యలను ప్రజలు గమనిస్తున్నారని, ప్రజలు న్యాయ నిర్ణేతలుగా ఉన్న ప్రజా న్యాయస్థానంలో ఓటుతో జగన్ కు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి

..మిగతా 2 లో



ప్రజాప్రశ్న
గురువారం 12 అక్టోబరు 2023



## ప్రజాకోర్టులో జగన్‌కు ఓటమి తప్పదు : కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

శ్రీధర్ రెడ్డి అన్నారు. చంద్రబాబుకు మద్దతుగా ఆయన బుధవారం నెల్లూరులోని 41వ డివిజన్ పరమేశ్వరి నగర్, 34, 35వ డివిజన్లలోని ప్రగతి నగర్, పైప్ లైన్ వీధుల్లో సంఘీభావ సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులకు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యి చంద్రబాబుకు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారనే విషయం ప్రతీ ఒక్కరికీ స్పష్టంగా అర్ధమవుతుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ కు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, ఓటుతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు లేకుండా ఓడించేందుకు ప్రజలు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. అత్యంత కష్టకాలంలో ఉన్న తనకు మద్దుతుగా నిలిచి, తన వెంట నడుస్తున్న ప్రజలకు కోటంరెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, షేక్ అల్లాభక్షు, పాలూరు నాగేశ్వర రావు, అద్దంకి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టోక్యోలో ఇండియన్ పార్లమెంటేరియన్స్ బృందం

**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** భారత పార్లమెంటు ప్రతినిధి బృందం టోక్యోలో గల బుద్ధ భగవాను గుడిని సందర్శించి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు మాట్లాడుతూ 6వ శతాబ్దంలో జపాన్‌కు బౌద్ధమతం పరిచయం చేయబడినప్పుడు జపాన్ మరియు భారతదేశం మధ్య సంబంధాలు ప్రారంభమైనట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయని, భారతీయ సంస్కృతి జపనీస్ సంస్కృతిపై గొప్ప ప్రభావాన్ని చూపిందని, మరియు ఇది జపనీస్ ప్రజలలో భారతదేశానికి దగ్గరగా ఉన్న భావనకు మూలం అని తెలిపారు. భారత పార్లమెంటు బృందం టోక్యో స్టాక్ ఎక్స్ఛేంజ్ సందర్శించారు. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ భారత పార్లమెంటు బృందానికి స్టాక్ ఎక్స్ఛేంజ్ పనితీరు మరియు భారతదేశ కంపెనీల పాత్ర మొదలగు ఆర్థిక అంశాలపై సవివరంగా తెలియజేశారు. తదుపరి ద్వైపాక్షిక సంబంధాలపై జపాన్ పార్లమెంటేరియన్స్ (డైట్) గణేష్ గ్రూప్‌తో భారత పార్లమెంటు ప్రతినిధుల సమావేశం జరిగింది. బీద మస్తాన్ రావు మాట్లాడుతూ జపాన్ మరియు భారత్ మధ్య జరిగిన ఇటీవలి శిఖరాగ్ర సమావేశాలలో రెండు దేశాలు భారతదేశంలో జపాన్ కంపెనీల పెట్టుబడులను ప్రోత్సహించడానికి అంగీకరించాయిని, ఈ సందర్భంగా రాబోవు 5 సంవత్సరాలలో జపాన్ నుండి భారతదేశానికి ప్రభుత్వ మరియు ప్రైవేట్ పెట్టుబడులు మరియు ఫైనాన్సింగ్ 5 ట్రిలియన్ యెన్ల లక్ష్యంగా నిర్దేశించుకున్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో పరిశ్రమలు స్థాపించేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక ప్రోత్సాహకాలు ఇస్తున్నారని, వీటిని సద్వినియోగం చేసుకుంటూ ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టేందుకు జపాన్ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జపాన్ పార్లమెంట్ సభ్యులను కోరారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను మెరుగుపరచడంపై చర్చించేందుకు జపాన్ మాజీ ప్రధాని, జపాన్ ఇండియా అసోసియేషన్ చైర్మన్ యోషిహిడే సుగాతో భారత పార్లమెంటు సభ్యుల బృందం సమావేశమైంది. ఈ సందర్భంగా బీద మస్తాన్ రావు మాట్లాడుతూ 2023 సంవత్సరం లో జపాన్, భారతదేశం వరుసగా జి7, జి20 అధ్యక్ష పదవులను కలిగి ఉన్న సంవత్సరం అని, అంతర్జాతీయ సమాజంలోని వివిధ సమస్యలపై కలిసి పనిచేయాలనే తమ నిబద్ధతను ఇరువురు ప్రధాన మంత్రులు ధృవీకరించారని, మరియు జపాన్-భారత్ సంబంధాలను మరింత అభివృద్ధి చేసేందుకు ఏకీభవించారని గుర్తు చేశారు.

# నిధుల్లేక సర్పంచులు నీరసం

**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :**

ఆదాయ వనరులు అంతగా లేని గ్రామపంచాయతీల పరిస్థితి మూలిగే నక్కపై తాటి పండు పడినట్లుగా తయారైంది. ఓజిలి మండలం లో ఇప్పటికే గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక సతమతమౌతుండగా, మరోపక్క కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు దారిమల్లడంతో సర్పంచులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. దీంతో పంచాయతీల్లో ఆర్థిక సంక్షోభం నెలకొంది. ఆదాయ వనరులు అంతగా లేని చిన్న గ్రామ పంచాయతీల నిర్వహణ కత్తిమీద సాములా మారింది. పంచాయతీల్లో కొరత వేధిస్తోంది. ఖాతాల్లో నిధులు లేకపోవడంతో రోజు వారీగా పారిశుధ్య పనుల నిర్వహణ కూడా కష్టంగా మారిందని సర్పంచులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రథమ పౌరులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. బకాయిలపై ప్రశ్నిస్తే ఎక్కడ ఇబ్బందులు పెడతారనే భయంతో ఆందోళన చెందుతున్నారు. గ్రామంలో ప్రజలకు ఏ కష్టమొచ్చినా, నష్ట మొచ్చినా సర్పంచ్ తలుపే తడతారు.. ఊళ్లో ఏ పనీ జరగాలన్నా సర్పంచ్‌ల ద్వారానే నడుస్తాయి. మొత్తానికి ఆ ఊరికి సర్పంచే సర్వస్వం. కానీ మారిన పరిస్థితులు, రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో ఇప్పుడా పదవి ముళ్ల కుర్చీలా మారుతోంది. ఆర్థిక ఇబ్బందులు ఒకవైపు, గ్రామాల్లోనూ నాయకుల ఆదిపత్యంతో సర్పంచ్ కుర్చీకి విలువ తగ్గుతోంది. రూ.లక్షలు ఖర్చు చేసి ఎన్నికల్లో గెలుపొందితే ఆశించిన మేర పనులు సాగక వారు దిక్కుతోచని స్థితిలో పడిపోతున్నారు. ఆర్థిక సంఘం నిధులూ పక్కదారి కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే ఆర్థిక సంఘం నిధులూ పక్కదారి పడుతున్నాయి సచివాలయ వ్యవస్థ బలోపేతం చేస్తూ గ్రామ పంచాయతీ వ్యవస్థను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుండటంతో పంచాయతీలకు ఎన్నికైన రాజకీయ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారనుంది. ఒకప్పుడు హీరోలు గా తలెత్తుకుని గ్రామ పంచాయతీలో పెత్తనం చలాయించిన సర్పంచ్ లు నేడు జీరోలుగా మారారు. గ్రామీణ ప్రజానీకానికి ఏ పని కావాలన్నా సచివాలయాలను వలంటీర్లను సంప్రదిస్తే తప్ప తమ పనులు పూర్తి కానిపరిస్థితి నెలకొంది. సర్పంచులు రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారింది. సర్పంచుల బలోపేతం..పంచాయతీలునిర్వీ ర్యంసచివాలయఉద్యో గు లబదిలీలుల తో సర్పంచ్ లు లబోదిబోమంటున్నా రు. ప్రభుత్వం పంచాయతీ సర్పంచ్ ల ను పక్కనపెట్టి గ్రామసచివాలయా లకు బలోపేతం చేస్తున్న నేపథ్యంలో సచివాలయాలు వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు సైతం అవసరమైన పనులన్నీ అందుతున్నాయి. తాజాగా గ్రామాల్లో భూముల రీ సర్వే మొదలు భూముల రిజి స్ట్రేషన్ వరకు సచివాలయ వ్యవస్థ పరిధిలోకి తెచ్చేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. గ్రామీణ ప్రజలెవరు గ్రామపంచాయతీలను సర్పంచ్ ను ఏ పని కోసం ఆశ్రయించాల్సిన పని లేకుండా సచివాలయాల్లోనేపూర్తవుతుండడంతో ఉత్సవ విగ్రహాలు కన్నా హీనంగా దిష్టిబొమ్మల మారామని సర్పంచులు గొగ్గోలు పెడుతున్నారు.కేంద్రం నుండి రావలసిన 14 ,15.వ ఆర్థిక సంఘం నిధులు సైతం దారి మళ్లించడంతో తమ వద్దనిధులు లేక విధులు లేక ఏదైనా గ్రామ ప్రజల అవసరాలు పనుల కోసం తమ వద్దకు వచ్చిన తాము సైతం వాలంటీర్లను సచివాలయాన్ని ఆశ్రయించాల్సి వస్తుందని వాపోతు న్నారు. 73, 74, వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా సర్పంచులకు రాజ్యాంగబద్ధంగా చట్టబద్ధంగా న్యాయబద్ధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నుండి దాఖలైన నిధులు విధులు అధికారాలు ఇవ్వకపోగా కేంద్రం పంచాయతీలకు జమచేసిన ఆర్థిక సంఘం నిధులను సైతం దారి మళ్ళించ డం సర్పంచ్ లకు మింగుడుపడని అంశంగా మారింది.మళ్లీ తిరిగి ప్రజల వద్దకు వెళ్లి ప్రజల మద్దతు అభిమానాన్ని పొంది సర్పంచ్ గా ఎన్నికవాలన్నా లేదా ఆ నియోజకవర్గ శాసనసభ్యునికి మద్దతు ఇచ్చి గ్రామాల్లో తమ పరపతితో ఓట్లు వేయించాలన్నా తమకు ప్రజల్లో ఏం పరపతి ఉందని ప్రజలకు ఏమి చేయగలిగామని ప్రజల నుండి ఓట్లు అడుగుతామనేది. వీరి ఆవేదన ఎక్కువగానే ఉంది. ఈ నేపథ్యంలో సర్పంచ్లు గా ఎన్నికైన వారు గ్రామాల్లో చిన్నచిన్న పనులు కూడా చేయలేని పరిస్థితుల్లో వీరి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్ధంగా మారిందని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓజిలి మండలం లో ఇప్పటి వరకు హీరోలుగా ఉన్న సర్పంచులు ప్రస్తుతం జీరోలుగా మారుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమ విధులు, నిధులు ,అధికారాల కోసం పార్టీలకు అతీతంగా పోరాటం తప్ప మరో మార్గం లేదని తాడోపేడో తేల్చుకునేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారని మండలం ప్రజలు చెవులు కోరుకొంటున్నారు. నిధులు రాని పక్షంలో పార్టీలు మారి సూచనలు ఉన్నట్లు తెలుస్తోంది.

# చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయి



**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తాళ్లపూడి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని రాజ్యసభ సభ్యులు వేణుంబాక విజయ సాయి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన స్వగ్రామమైన నెల్లూరుజిల్లా ముత్తుకూరు మండలం, తాళ్లపూడి గ్రామంలో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తిరుపతి పార్లమెంటు సభ్యులు గురుమూర్తితో కలిసి విజయసాయి రెడ్డి పర్యటించారు. తొలుత గ్రామానికి విచ్చేసిన విజయసాయి రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలకగా, స్థానిక సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. తదుపరి గ్రామంలోని చెరువును పరిశీలించి మరింత సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. గ్రామ సమీపంలోని స్మశానవాటికను పరిశీలించారు. అనంతరం తాళ్లపూడి గ్రామంలో చేపట్టిన, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వివిధ శాఖల అధికారులతో ఎంపీ విజయసాయి రెడ్డి చర్చించారు. తఈ సందర్భంగా ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ తన స్వగ్రామమైన తాళ్లపూడి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు ఐదు కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, మరో 15 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించినట్లు ఆయన చెప్పారు. గ్రామంలో ఇరిగేషన్ కాలువల అభివృద్ధి పనులు, రోడ్లు, సైడ్ కాలవలు, గ్రామ కొలనుల వద్ద వాకింగ్ ట్రాక్, గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా సోలార్ విద్యుత్తు లైట్లు, వివాహాది శుభకార్యములకు కన్వెన్షన్ సెంటర్, సాయిబాబా గుడిని అభివృద్ధి చేసి దేవాదాయ శాఖకు అప్పగించడం, మాతమ్మ గుడి వద్ద కమ్యూనిటీ హాలు నిర్మాణం, సున్నపుగుంట చెరువు అభివృద్ధి వంటి మొదలైన అభివృద్ధి పనులను మరో ఆరు నెలల్లో పూర్తిచేసేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. గ్రామంలోని స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మించామని, అన్ని వసతులతో మహాప్రస్థానం లాగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. అలాగే గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందన్నారు. గ్రామంలో పర్యటించడం చాలా సంతోషంగా ఉందని, చిన్ననాటి జ్ఞాపకాలన్నీ గుర్తుకొచ్చాయని చెప్పారు. బడుగు బలహీన వర్గాల శ్రేయస్సే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, ఆయనకు ప్రజలంతా అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఆర్డబ్ల్యూఎస్ ,ఎలక్ట్రికల్ ఎస్ఈలు కృష్ణమోహన్, అశోక్ కుమార్, విజయన్ , జడ్పిసిఓ చిరంజీవి,సిపిఓ ఎస్. రాజు, డిసిహెచ్ఎస్ రమేష్ నాథ్, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రజాప్రశ్న గురువారం 12 అక్టోబరు 2023



# ఘనంగా మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** వైసిపి యువ నాయుకులు, గూడూరు జడ్పిటిసి ఊటుకూరు యామిని భర్త మహేంద్ర రెడ్డి జన్మదిన వేడుకలను గూడూరు రూరల్ మండల వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక టవర్ క్లాక్ వద్ద మహేంద్ర రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ముఖ్య అతిథిగా హాజరైన వైసిపి రాష్ట్ర సీఈసీ సభ్యులు యల్లసిరి గోపాల్ రెడ్డి చేతుల మీదుగా కేక్ ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు.అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మహేంద్ర రెడ్డి వైయస్ రాజశేఖర్ రెడ్డి మృతి చెందిన తర్వాత ఆయన మీద అభిమానంతో నెల్లటూరు లో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసి జగన్మోహన్ రెడ్డి తో వెన్నంటి నడిచిన వ్యక్తి అన్నారు.ఎలాంటి పార్టీ ప్రయోజనం ఆశించకుండా పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు.మహేంద్ర రెడ్డి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నాన్నారు.ఈ కార్యక్రమంలో విందూరు ఎంపిటిసి వెంకటరెడ్డి,వైసిపి నాయుకులు యల్లా శ్రీనివాసులు రెడ్డి, సురేష్ రెడ్డి, పెంచల రాజు,నన్నూరు రాజశేఖర్,చల్లా తిరుపాలు, ధనుంజయ రెడ్డి,కొండా నారాయణ, కోటేశ్వర రావు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణకు సహకరించండి

- ఎస్సై వి. బ్రహ్మానాయుడు



**సూళ్లూరుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలో మితిమీరిన ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్న పట్టణ వాసులకు నూతనముగా బాధితులు స్వీకరించిన ఎస్సై వి. బ్రహ్మానాయుడు ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించారు.పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు వ్యాపారులు , వాహన చోదకులు అందరు సహకరించాలని ఎస్సైబ్రహ్మానాయుడు విజ్ఞప్తిచేశారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో ఇరువైపులా తోపుడు బండ్లు, వ్యాపారస్తులు రోడ్లపై ఆక్రమాలు చేపట్టకూడదని హెచ్చరించారు. పరిధికి మించి ప్రయాణికులతో మితిమీరిన వేగం తో ప్రయాణించే ఆటో లపై చర్యలు తప్పదన్నారు.రోడ్లపై వాహనాలను నిలపరాదని రోడ్లపై ట్రాఫిక్ నియంత్రణకు సహకరించని వాహనాలకు జరిమాణాలు విధించడం జరుగుతుందన్నారు.



# ప్రజాసంక్షేమం, అభివృద్ధిలో ఇది ట్రైలర్ మాత్రమే



- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి
- రానున్న రోజుల్లో మరింతగా అభివృద్ధి
- మడపల్లిలో రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం

**ఆత్మకూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన మొదటి రోజు నుంచి ప్రతి కుటుంబాన్ని, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి, సంక్షేమం బాటలో నడిపేందుకు ఆహర్నిశలు శ్రమించారని, ఇప్పటి వరకు అందచేసిన ప్రజాసంక్షేమం, అభివృద్ధి ట్రైలర్ మాత్రమేనని, రానున్న రోజుల్లో ప్రజలకు మరింత ఎక్కువగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందచేస్తారని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా బుధవారం మడపల్లి సచివాలయంలో పరిధిలో రెండవ రోజు ఎమ్మెల్యే మేకపాటి పర్యటించారు. తొలుత గ్రామంలోని దర్గా, రామాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మేకపాటి అనంతరం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందచేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రతి గడపలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందచేసిన సంక్షేమ పథకాలను స్వయంగా ప్రజలకు చదివి వినిపించి ముఖ్యమంత్రికి ఏం చెప్పామంటారంటూ ప్రశ్నిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తెలిపిన పలు సమస్యలను అధికారులకు తెలిపి సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామానికి చెందిన ఓ దివ్యాంగుడు తమకు పించను నగదు పెంపుదల చేసి అందించాలని కోరడంతో అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందచేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలతో ప్రజలంతా జగనన్న నాయకత్వాన్నే కోరుకుంటున్నారని, రానున్న 2024 ఎన్నికల్లో ప్రతిపక్షాలకు సున్నా స్థానాలు ఎందుకు వస్తాయో ప్రజలే చెబుతారన్నారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకుసంక్షేమాన్ని అందించేందుకు వ్యవస్థలను మాత్రమే ఏర్పాటు చేయడం జరిగిందని, సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లీనిక్లను ఏర్పాటు చేసి గ్రామాల నుండి స్వపరిపాలన అందించే విధంగా వ్యవస్థలను ఏర్పాటు చేశారని వివరించారు. నాడు నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి, సచివాలయం ద్వారా గ్రామాల్లోనే అన్ని ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తెచ్చారన్నారు. అంతేకాక ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి క్యాంపులను ఏర్పాటు చేసి వేలాది రూపాయలు ఖర్చు అయ్యే వైద్యసేవలు ఉచితంగా అందిస్తున్నారని అన్నారు. ఇవే కాకుండా మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారని అన్నారు. గతంలో ప్రతిపక్ష పార్టీలు నాలుగు సంవత్సరాల పాటు ప్రజాసంక్షేమాన్ని మరచి ఆఖరి సంవత్సరంలో మహిళలకు పసుపు కుంకుమ లాంటి పథకాన్ని పెట్టి రూ.10వేలు అందచేశారని అన్నారు. ఆ సమయంలో కూడా రూ.20వేల కోట్ల బిల్లులను నిలుపుదల చేయడం జరిగిందని వివరించారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిలన్నింటిని మొదటి రోజు నుంచే నెరవేర్చుకుంటూ వచ్చారని, ప్రజల మద్దతుతో మరెంతగా సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తామని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని, 175కు 175 స్థానాల్లో తప్పక విజయం సాధిస్తామని పేర్కొన్నారు.

# మన ఊరు మన స్వర్ణముఖి పవిత్రతను కాపాడుకుందాం



- శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం
- ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** శ్రీకాళహస్తి స్వర్ణముఖి నదిలో నిర్మాణ వ్యర్థాలను తీసుకొచ్చి పడవేస్తే క్రిమినల్ చర్యలు తీసుకోబడతాయని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు హెచ్చరించారు. సువర్ణముఖి నది పవిత్రతను కాపాడడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. శ్రీకాళహస్తి పట్టణ పరిధిలోని స్వర్ణముఖి నది లో గృహ నిర్మాణ వ్యర్థాలను పెద్ద ఎత్తున తీసుకువచ్చి పడవేస్తున్న వైనంపై శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు స్పందించారు. ప్రస్తుతం రామసేతు వంతెన సమీపంలో కరకట్ట పైన దిగువన నదిలోకి పెద్ద ఎత్తున వ్యర్థాలను తీసుకొచ్చి పడవేస్తున్నారు. గతంలో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సూచనలతో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు స్వర్ణముఖి నదిని శుభ్రం చేయించారు. నదిలోకి ఎవరు వ్యర్థపదార్థాలు తెచ్చి వేయకుండా చర్యలు చేపట్టారు. అయితే మళ్లీ ట్రాక్టర్లు, ఎద్దుల బండి ల తో గృహ నిర్మాణ వ్యర్థాలను తీసుకొచ్చి నదిలో ఇష్టానుసారంగా పడేస్తున్నారు. దీంతో నది డస్ట్ బిన్ యార్డు లా తయారు అవుతుంది. ఓవైపు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తుడా సహకారంతో 12 కోట్లు వెచ్చించి స్వర్ణముఖి సుందరీ కరణ పనులు చేయిస్తున్నారు. మరోవైపు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు నదిలో మురికి నీరు కలవకుండా ప్రత్యేక పైప్లైన్ వేసి మురికి నీరు బయటకు పంపే విధంగా దేవస్థానం ద్వారా ప్రతిపాదనలు చేస్తున్నారు. సువర్ణముఖి నదిని ఆలయ పరిసరాల నుంచి పట్టణ పరిధి వరకు అత్యంత సుందర శోభితంగా ఉండేలా చేయాలన్నా లక్ష్యాన్ని దెబ్బతీసే విధంగా వ్యర్థాలను తీసుకువచ్చి నదిలో పడేస్తున్న వైనం తీవ్ర వేదన కలిగించే పరిస్థితి ఏర్పడింది. దీనిపై శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు స్పందించి మరోసారి జెసిబి ని పెట్టి నదిలో వేసిన వ్యర్థాలను తొలగింపు చేపట్టారు. నదిలోకి డస్ట్ వేసే ట్రాక్టర్లు,ఎద్దుల బండ్లను అనుమతించకుండా చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని దేవస్థానం అధికారులు ను చైర్మన్ ఆదేశించారు. పట్టణ పరిధి వరకు నదిలో వ్యర్థాలు వేయకుండా సెక్యూరిటీ పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ స్వర్ణముఖి నదిలో ఎలాంటి డస్ట్ తీసుకొచ్చి వేసిన క్రిమినల్ కేసులు నమోదు చేయించి, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాక్టర్లు ఎద్దుల బండ్లు నడిపేవారు వ్యర్థాలు నదిలో వేయవద్దని విజ్ఞప్తి చేశారు. నది పవిత్రత కాపాడడానికి ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఏఈ కిషోర్ కుమార్ వర్క్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ చైర్మన్ సీసీ సుదర్శన్ రెడ్డి మరియు దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు

ప్రజాప్రశ్న
గురువారం 12 అక్టోబరు 2023

# మా నాన్నకు ఒక్క అవకాశం ఇవ్వండి

## ▸▸ పులివర్తి వినీల్

## ▸▸ చంద్రబాబు అక్రమ అరెస్టుపై పల్లె పల్లెలో “బాబుతో నేను” కరపత్రాల పంపిణీ..

**తిరుపతి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టు చేశారు. అక్రమ అరెస్టుకు నిరసనగా “బాబుతో నేను” అనే కరపత్రాలను చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ ప్రతి పల్లెలో, ప్రతి వాడలో ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. బుధవారం సాయంత్రం కొటాల , పుల్లయ్యగారిపల్లి హరిజనవాడల్లో పులివర్తి వినీల్ పర్యటించారు. ముందుగా తమ గ్రామానికి వచ్చిన పులివర్తి వినీల్ కు కార్యకర్తలు అభిమానులు ఆహ్వానం పలికారు. మహిళలు, హారతులతో ఘన స్వాగతం పలికారు. వినీల్ కరపత్రాలను పంచుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని, పక్షపూరితమైన రాజకీయ కోణంతో ముడిపడి ఉందని, లోకేష్ బాబు పై కూడా అక్రమ కేసులు బనాయించాలని, ఎదురులేని మూర?పు పరిపాలన చేయాలని వైసిపి చూస్తున్నట్లు వినీల్ అన్నారు. అంతేకాకుండా ఇప్పటివరకు ఎటువంటి ఆధారాలను సిఐడి అధికారులు పొందుపరచలేదని వీటన్నిటికీ 2024లో తగిన బుద్ధి చెబుతామని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గానికి సమర్థవంతమైన నాయకుడు పులివర్తి నాని.నానికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వినీల్ కోరారు. వాడవాడలలో



తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు,మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నా.. ఈ బిల్లులేంటన్నా

## ▸▸ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వినూత్న నిరసన

**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** విద్యుత్ బిల్లుల ఇబ్బడిముబ్బడి పెంపుపై నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. చంద్రబాబుకు మద్దతుగా నెల్లూరులోని 34, 35వ డివిజన్లలో బుధవారం ఆయన స్థానికులతో కలిసి సంఘీభావ సదస్సులను నిర్వహించారు. సదస్సుల్లో భాగంగా విద్యుత్ ఛార్జీల పెంపుపై ప్రజలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ప్రజలతో కలిసి కరెంటు బిల్లులను మెడలో వేసుకుని గాంధీగిరి నిరసన తెలిపారు. జగనన్న ఈ బిల్లులేంటన్న అంటూ నినాదాలు చేశారు. ఏ పాపం చేశామని మాకీ కరెంటు ఛార్జీల శాపం అంటూ నిలదీశారు. కరెంటు బిల్లులు పెంచేదీ జగన్మోహన్ రెడ్డే.ఆ సాకుతో పథకాలు కట్ చేసేది జగన్మోహన్ రెడ్డే అని కోటంరెడ్డి ఈ సందర్భంగా అన్నారు. సాధారణంగా కరెంటు తీగలు పట్టుకుంటే షాక్ కొడుతుందని, అయితే సిఎం జగన్ ప్రభుత్వంలో కరెంటు బిల్లులు పట్టుకుంటే షాక్ కొడుతుందని ఎద్దేవా చేశారు. ఈ బిల్లుల వల్ల పేద, మధ్య తరగతి ప్రజలు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని కోటంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.



వినూత్న నిరసన చేస్తున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

# ఒక పేపర్ వేసే స్థాయి నుంచి ‘లా’ చదివే స్థాయికి వచ్చానంటే నా తల్లిదండ్రులే కారణం

▸▸ నేను ఏ రోజుటికి ఏ స్థాయికి వెళ్లిన మా తల్లిదండ్రులకు రుణపడి ఉంటా

▸▸ వాలంటరీ ఉద్యోగం చేస్తూ లా చదివా నా ప్రజలకు సేవ చేస్తూ వచ్చా



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అనేదానికి ఉదాహరణ ఈ కుర్రాడు. గూడూరు రెండో పట్టణ పరిధిలోని జానకిరామ్ పేటకు చెందిన అక్కిశెట్టి మాని కుమార్. అనే యువకుడు అంచలంచెలుగా ఎదిగి ఉన్నత స్థానంలో నిలిచాడు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, స్నేహితుల చొరవతో న్యాయవాది వృత్తిని చేపట్టాడు. హైకోర్టులో న్యాయ వాదిగా గుర్తింపు పొందారు. చిన్నతనం నుండి సొంత కాళ్లపై నిలబడాలని అనే తపన మానికుమార్. లో కసి పెంచింది.డిగ్రీ చదువుతూనే పేపర్ బాయ్ గా ఏడాది పాటు పనిచేశాడు.ప్రొఫెషనల్ కొ రియర్ బాయ్ గా మరో ఏడాది పనిచేస్తూ చదువు కొనసాగించాడు.డిగ్రీ పూర్తి కాగానే ఓ సంస్థలో ఉద్యోగిగా చేరి నెల్లూరులో లా పూర్తిచేశాడు మానికుమార్.ప్రస్తుతం వాలంటీర్ గా చేస్తూ హైకోర్టు లో న్యాయవాది పనిచేసేందుకు ఎంపికయ్యారు.ఓ వైపు చదువుకుంటూ మరోవైపు ఎవరిమీద ఆధారపడకుండా సంపాదిస్తూ అందరిచేత శభాష్ అనిపించుకున్నారు మణికుమార్ కుమార్..అందుకే అన్నారు.కృషి,పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చుని.ఆల్ ది బెస్ట్ మని కుమార్.



# శ్రీకాళహస్తిలో ఘనంగా పెద్దిరెడ్డి జన్మదినోత్సవ వేడుకలు

**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన సందర్భంగా శ్రీకాళహస్తి వైఎస్ఆర్సిపి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా భారీ కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలయ పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎమ్మెల్యే కుమారుడు ఆకర్ష రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన ఉమ్మడి జిల్లాల్లో పండగ వచ్చినట్టే అని అన్నారు. నిబద్ధతగల నాయకుడని కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా పలికే పెద్దాయనగా ఆయన్ని చెప్పుకుంటారని అన్నారు. ఈ గుమ్మడి బాలకృష్ణయ్య, పాలక మండలి సభ్యులు మున్నా జయ శ్యామ్,మార్కెట్ కమిటీ చైర్మన్ మధు, గోర , ఫాజిల్, పరిధ్, దాము, సుబ్బారెడ్డి,శ్రీనివాసులు రెడ్డి, కరుణాకర్, లీలా, పెరుమాళ్, హరిరాయల్, చల్లాజయరామయ్య, ప్రమీలమ్మ, ఋష్యేద్రమని, విజయలక్ష్మి, దీపిక, షర్మిల ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా ప్రభుత్వాన్ని... త్వరలో సాగనంపుదాం

## ▸▸ రాబోయేది చంద్రన్న రాజ్యం

## ▸▸ సుబ్రహ్మణ్యం రాజు

**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :**
మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్ట్ అక్రమమని మా నాయకుడు కడిగిన ముత్యం లా బయటకు వస్తారని
వైకాపా ప్రభుత్వాన్ని త్వరలో సాగనంపుదాం అని 2024 ఎన్నికల్లో చంద్రన్న రాజ్యం రాబోతుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం రాజు అన్నారు. నిజాయతీగా రాజకీయాలు చేసిన పున్నమి చంద్రుడు చంద్రబాబు అని అన్నారు. “అక్రమ కేసులో అరెస్టు చేసి చంద్రబాబును జైలులో ఉంచారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఆయన్ని అరెస్టు చేశారు. 32 రోజులైంది.. ఏమైనా ఆధారాలు సంపాదించారా? కార్యకర్తల కష్టంతో నడిచే పార్టీ మాది. మా పార్టీకి చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా విరాళాలు వచ్చాయి. మా పార్టీకి 40 ఏళ్ల చరిత్ర ఉంది. నిన్న, మొన్న వచ్చిన మీ పార్టీకి వందల కోట్లు ఎలా వచ్చాయి?” ఆయన ప్రశ్నించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కి మంచి రోజులు వస్తున్నాయనివైసిపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది అని పాశం సునీల్ కుమార్ అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం తథ్యమని అని అన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజలు,మేధావులు, ప్రభుత్వ ఉద్యోగులు, రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించివైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది అని అన్నారు.సమస్యలు పరిష్కరించడంలో టిడిపి తోనే సాధ్యం అని అన్నారు. వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు, అక్కా చెల్లెమ్మలు, అన్న, తమ్ముళ్లు,అటు ప్రభుత్వ ఉద్యోగులు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని రాష్ట్రాన్ని అభివృద్ధికి దూరం చేశారని, అరకూర సంక్షేమ పథకాలతో ప్రజల్ని మోసం చేస్తున్నారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు జగన్ మోహన్ రెడ్డి ఒక నియంత, ఫ్యాక్షనిస్ట్ అని అరాచక వాది అని అన్నారు.చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే కరువు వస్తే.నువ్వు వస్తే కరోనా వచ్చిందిగా అని ఎద్దేవా చేశారు.జగన్ ప్రభుత్వం లో రైతులు ,ఉద్యోగులు, టీచర్స్ అందరూ మునిగిపోయారని అన్నారు.పెట్రోలు ,డీజిల్ ధరలు దేశంలోనే ఆంధ్ర రాష్ట్రంలో ఎక్కువగా ఉన్నాయని. అన్నారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రం లో ఎన్ని ఆరాచకాలు జరుగుతున్నాయో ప్రజలకు తెలుసు అని అన్నారు.రాష్ట్రం అన్ని రంగాలలో వెనకబడి మన అందరిపై అప్పుల భారం మోపిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. రాబోయే రోజులలో ఇంకా అప్పులు చేసి మరింత భారం మన అందరిపై మోపుతారనిఅన్నారు. 2024 ఎన్నికల తెలుగుదేశం పార్టీ నీ గెలిపించాలని పిలుపునిచ్చారు.

# ఆరోగ్యానికి భరోసా జగనన్నకే సాధ్యం

## ▸▸ తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఎస్కే అబ్దుల్ రెహమాన్



**చిట్టమూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** చిట్టమూరు మండలం కోగిలిలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఎస్ కె అబ్దుల్ రెహమాన్ ఈ కార్యక్రమానికి హాజరైయ్యారు.ప్రతి పేదవాడి ఆరోగ్యానికి భరోసా కల్పించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పిన ఆయన అందరికీ ఆరోగ్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. నిరుపేదలకు సైతం కార్పొరేట్ వైద్య సేవలందాలని ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారన్నారు.వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేదల సంక్షేమం,అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రిని 2024 ఎన్నికల్లో ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోగిలి సచివాలయ కన్వీనర్ ఖాదర్ వల్లీ, పలువురు ఉన్నారు.